'తేజ' వృద్ధాశ్రమానికి గూడా బ్రదర్స్ వితరణ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల తేజ వయో వృద్ధాశ్రమానికి తూర్పు గంగవరం గ్రామానికి చెందిన గూడ బ్రదర్స్ బుధవారం బియ్యం కూరగాయలు అందించి తమ వితరణ చాటారు. గ్రామానికి చెందిన గూడా నాగమ్మ, గూడ వెంకట్‌రెడ్డి, గూడ సుబ్బమ్మ, గూడ జయరామిరెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 25 కేజీల బియ్యం, కూరగాయలు అందించి భోజన వసతి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడా బ్రదర్స్ కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, వృద్ధాశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

తేజ వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగ క్షేత్రంలో ఉన్న తేజ వయో వృద్ధాశ్రమానికి దారం వారి పాలెం గ్రామానికి చెందిన పాలం కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం ఒకరోజు భోజనం వసతి సౌకర్యం కల్పించారు. దారం వారి పాలెం గ్రామానికి చెందిన పాలం కృష్ణారెడ్డి, కల్పనల ముద్దుల కుమారుడు దుర్గా స్వరూప్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమానికి 25 కేజీల బియ్యం, 5 కేజీల నూనె, 5 కేజీల ఉప్మా రవ్వ, 5 కేజీల పంచదార, 5 కేజీల కందిపప్పు, 5 కేజీల ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు అందించి ఒకరోజు భోజనం వసతి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలం కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీని అణచివేసేందుకు బీజేపీ కుట్ర

- పుట్లూరి కొండారెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దేశ రాజకీయాల్లో గాంధీ కుటుంబం మచ్చ లేని నాయకులని రాహుల్ గాంధీని భయపెట్టడం భయపడే ప్రసక్తే లేదని పుట్లూరి కొండారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వం చేసిన అరాచకాలను ఆయన ఖండిస్తే అవి వక్రీకరిస్తూ బిజెపి ప్రభుత్వం చూపించడం జరుగు తుందన్నారు. ప్రజల కోసం ఎప్పుడు పోరాటాలు చేస్తున్నటు వంటి నాయకుడు రాహుల్ గాంధీ అని తెలియజేశారు. రాహుల్ గాంధీ నిరంజన్ మోడీ ఆదాని విజయ్ మాలిని లాంటి వారిని సపోర్ట్ చేస్తూ వారిని కాపాడటం నిజం కాదా అని దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొండారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని అవినీతి పరునిగా చిత్రీకరిస్తూ న్యాయస్థానాలను కూడా తప్పుగా పట్టించి దోషిగా చిత్రీకరించడం సిగ్గుమాలిన ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ఈ దేశాన్ని ఆర్థిక ఊబిలో కూలిపోతోంది కాపాడమని పార్లమెంట్లో రాహుల్ గాంధీ మాట్లాడితే అది దేశద్రోహం మని బిజెపి వారు చిత్రలకించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు.

నేటి యువత భగత్ సింగ్ మార్గంలో నడవాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్
- ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు : నేటి యువత భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ రవీంద్రనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరికొయ్యలను చిరునవ్వులతో ఆహ్వానించిన త్యాగ పురుషులు నేటి యువత దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతి అక్రమాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో గొంతు విప్పాలని, అవినీతిపరులపై పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రధాని మోడీ ఏడాదికి కోటి ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారు, ఎవరికిచ్చారు చెప్పాలని డిమాండ్ చేశారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న బ్లాక్ మనీ ఇప్పటివరకు ఎందుకు చేశారు రాలేదు చెప్పాలని డిమాండ్ ఉద్యోగ అవకాశాలు కల్పన చేయకుండా కల్పన చేయకుండా మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజలను మరింత మోసం దేశ యువత అంటే పదుల సంఖ్యలో ఉండే కార్పొరేట్ శక్తుల అని ప్రశ్నించారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకులు రోజురోజుకు ప్రభుత్వాలు కూడా యువత ప్రశ్నించకుండా వారిని మారక ద్రవ్యాల వైపు, మద్యం వైపు వారి దృష్టిని మరలిస్తూ దేశంలోని యువతను నాశనం చేసేందుకు యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఉపాధి చూపకుండా తమ పబ్బం గడుపుకోవాలని ఇటువంటి అరాచక శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి యువకుడు పైన సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో యువత సక్రమమైన మార్గంలో నడిచినప్పుడే దేశం కూడా అభివృద్ధి బాటలో పయనిస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య, జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, కే అంజయ్య, టి శేషు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

డీఎస్పీ కిశోర్ కుమార్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం ఉరికొయ్యకేగి బలిదానమైన విప్లవ వీరుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మార్కాపురం డీఎస్పీ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ అన్నారు. స్థానిక ప్రెస్,క్లబ్ లో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మార్కాపురం ప్రెస్‌క్లబ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా మార్కాపురం డీఎస్పీ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానంతో సమానం అన్నారు. మార్కాపురం బ్లడ్,బ్యాంకులో రక్త నిల్వలు నిండుకున్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రెస్,క్లబ్, ప్రజాసంఘాలు సామాజిక స్పృహతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరిగేటప్పుడు పోలీస్,శాఖ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు. మొత్తం 37 మంది రక్తదానం చేశారు. 70 సార్లు రక్తదానం చేసిన ప్రసాద్ అనే మాజీ సైనికోద్యోగిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్,క్రాస్ సొసైటీ మార్కాపురం డివిజన్ చైర్మన్ డాక్టర్ కనకదుర్గ, సీపీఎం డివిజన్ నాయకులు డి.సోమయ్య, ప్రెస్,క్లబ్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఐజేయూ నాయకులు రమణ, ఎంపీజే రాష్ట్ర నాయకులు రజాక్, రెడ్,క్రాస్ నాయకులు ఆర్కేజీ నరసింహం, మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు వనజాక్షి, మాజీ కౌన్సిలర్ రాజు, రూబెన్, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జల దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : భూగర్భ జలాలను పెంచేందుకు రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో జల దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం మండ లంలోని రామచంద్ర కోట గ్రామంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ చెక్ డ్యాములు, చెరువు కట్టలు, ఫారం పొండు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని, దానిలో భాగంగానే ప్రపంచ జలదివస్తున్న కార్యక్రమాన్ని జడ్పీహెచ్ స్కూల్ హెడ్మాస్టర్ మహంతి నాయక్, విద్యార్థులు సిబ్బందిచే కలిసి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలలో, పిల్లలలో నీటి పొదుపు మరియు నీటిని భూగర్భ జలాలకి ఇంకిచ్చు పద్ధతుల గురించి తెలియ జేశారు. నీటిని పొదుపుగా వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దర్శనం మోహన్, కోఆర్డినేటర్ కే జిగీష, ప్రతినిధులు ఏ జగన్, మోహన్‌రెడ్డి, కే శివయ్య పాల్గొన్నారు.

ఏసీబీకి పట్టుబడ్డ ఎనర్జీ అసిస్టెంట్

విశాలాంధ్ర-మద్దిపాడు : ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుతున్న అవినీతి నిర్మూలించేందుకు అవినీతి నిరోధక అధికారులు లంచగొండి విధానాన్ని నిరోధించే క్రమంలో మండలంలోని దాడులు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో గుండ్లాపల్లి గ్రామ సచివాలయంలో పనిచేసే ఎనర్జీ అసిస్టెంట్ పట్టుబడ్డారు ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గుండ్లాపల్లి గ్రామ సచివాలయము నందు ఎనర్జీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం. చెన్నకేశవులును అదే గ్రామానికి చెందిన కుంచాల మోహన్ రావు అనే వ్యక్తి తన ఇంటికి సర్వీస్ మీటర్ కావాలని గత కొంతకాలం నుంచి కోరడమైనది. అదే క్రమంలో విద్యుత్ మీటర్ బిగించేందుకు 10 వేల రూపాయల డిమాండ్ చేయగా 7వేల రూపాయలను ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. బాధితుడు గుంటూరు ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది. గురువారం నాడు ఎనర్జీ అసిస్టెంట్ చెన్నకేశవులు గ్రామంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద నగదును తీసుకునే క్రమంలో ఏసీబీ డిఎస్పి టీవీ ప్రతాప్ కుమార్ తన బృందంతో చెన్నకేశవులును అదుపులో తీసుకుని సచివాలయం నందు విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచాను డిమాండ్ చేసినట్లయితే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 14400 ఫోన్ చేయాలని ఏసీబీ డిఎస్పి ప్రతాప్ కుమార్ కోరడమైనది. ఈ దాడులు నందు ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

జల సంరక్షణ చేపట్టండి భవిష్యత్తు తరాలను కాపాడండి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రతి ఒక్కరూ జల సంరక్షణ చేపట్టి భవిష్యత్తు తరాలకు నీటి సదుపాయాన్ని అందించి కాపాడాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్ రావు అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా బుధవారం రామభద్రపురం గ్రామంలో క్షేత్ర పర్యటన నిర్వహించి నీటి వినియోగాన్ని పరిశీలించారు. రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కురిసే ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, నీటిని అవసరం ఉన్నంత వరకే ఉపయోగించుకొని జల సంరక్షణ పాటించడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. విచ్చలవిడిగా నీటిని భూగర్భం నుండి తోడి, సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే రాబోయే తరాలకు నీటి సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

ఏరువాక కేంద్రాన్ని ఒంగోలులోనే కొనసాగించాలి

- కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్
- విజయవంతంగా ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ధర్నా

విశాలాంధ్ర- ఒంగోలు : జిల్లా కేంద్రంలో ఒంగోలులోని జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రం డాట్ సెంటర్ ఏరువాక కేంద్రాన్ని తరలించడాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ఒంగోలులోనే కొనసాగించాలని కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రంగారావు మాట్లాడుతూ ఒంగోలు ఏరువాక కేంద్రం తరలింపు అంటేతూర్పు ప్రాంత వ్యవసాయ దారులకు, సాంకేతిక సలహాలు, యాజమాన్య మేడ వెంపులు, చీడపీడల నుండి పంటల రక్షణకు అవసరమైన సంప్రదింపులు, సలహాలకు రైతులను దూరం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు. జిల్లాలో పొగాకు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి దేశంలోని ఎక్సైజ్ డ్యూటీల ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెట్టే ప్రకాశం జిల్లా రైతాంగానికి వ్యవసాయ సలహాలు, సంప్రదింపులు దూరం చేయటం ఎంతవరకు సబబు అన్నారు. ప్రధానంగా నూతన వంగడాలు, అధికోత్పత్తికి మెరుగైన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణకు చేపట్టవలసిన చర్యలు వర్షాభావ, అధిక తేమ, అధిక వర్షం తీసుకోవాల్సిన చర్యలు వంటి అనేక సలహాలు, సంప్రదింపులకు, తూర్పు ప్రకాశం, బాపట్ల జిల్లా జిల్లా రైతాంగం దూరంగా కావాల్సిందేనని ప్రశ్నించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ దర్శిలో కెవికె ఉన్నదని నెపంతో ఒంగోలులోని ఏరువాక కేంద్రాన్ని పల్నాడు జిల్లా నరసరావుపేటకు తరలించడం సరికాదన్నారు. ఏపి రైతు సంఘం నాయకులు పమిడి వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా భౌగోళికంగా, భూసార పరంగా, వాతావరణ పరంగా వివిధ వైవిధ్యాలతో కూడుకున్నదన్నారు. ఒంగోలు ఏరువాక కేంద్రాన్ని తరలింపు ఇకనైనా మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి లలితకుమారి, జామాయిల్, సుబాబుల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె వీరారెడ్డి, ఏరువాక సలహా కేంద్రం సభ్యులు మండవ శ్రీనివాసరావు, ఎపి రైతు సంఘం ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఉప్పుటూరి ప్రకాశరావు, జుజ్జురి జయంతి బాబు, మారెళ్ల సాయి, బోడావుల లక్ష్మీ నారాయణ, చుండూరి శ్రీరామమూర్తి, ఆళ్ల శ్రీమన్నారాయణ, మన్నం నాగేశ్వరరావు, రావిపాటి మల్లీశ్వరరావు,పాపులూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగ ఫలాలు మరువలేనివి

భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : అమరవీరుల త్యాగ ఫలాలు మరువలేనివని, వారిని స్మరించుకోవడం మనకెంతో గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని బొద్ది కూరపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఎస్సీ విఆర్ పాఠశాలలో గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అతి చిన్న వయసులో 1931 మార్చి 23వ తేదీన బ్రిటిష్ ముష్కరుల చేతిలో ఉరి తీయబడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లను స్మరించుకుంటూ ఇలాంటి వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు పి శ్రీమన్నారాయణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర-దర్శి : భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దర్శిలోని ప్రశాంత స్కూల్, బీ సీ కాలేజీ బాలుర హాస్టల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా అమరవీరుల చిత్ర పటానికి వసంత స్కూల్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు. మరియు బీసీ కాలేజీ హాస్టల్ వార్డెన్ పుల్లారావు.మాజీ డివైఎఫ్ఐ నాయకులు సందు వెంకటేశ్వరరావు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్యలు పూలమాలవేసి నివాళులర్పించారు. పాల్గొన్న విద్యార్థుల తోటి ప్రతిజ్ఞ చేపించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 1928లో బ్రిటిష్ ప్రభుత్వం, కార్మిక ఉద్యమాలను అణచి వేయడానికి, ప్రజా భద్రత బిల్లు పారిశ్రామిక సంబంధాల బిల్లును తీసుకువచ్చింది అని అన్నారు. ఇవి రెండూ విప్లవ కార్మిక ఉద్యమాలను నిషేధించేవే వీటికి వ్యతిరేకంగా ఏప్రిల్ 8న పార్లమెంట్‌లో బాంబు వేసి సంచలనం సృష్టించాలని, ఈ నిరంకుశ బిల్లులను వ్యతిరేకంగా చైతన్యం తీసుకురావాలని భగత్ సింగ్ బృందం భావించి. ఓటుకేశవ దత్తుతో కలిసి భగత్ సింగ్ ఈ బాంబులు వేశారు. తప్పించుకోకుండా అక్కడే నిలబడి నినాదాలు ఇచ్చారు. కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను బ్రిటిష్ ముష్కరులు ఉరితీసిన మార్చి 23 లౌకిక ప్రజాస్వామ్య దినముగా ప్రకటించాలని డిమాండ్ చేసినారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పోరాడుతాం అన్నారు. భగత్ సింగ్ వీలునామాను విద్యార్థులకు పాఠ్యాంశాలు నిర్మించాలని వారుకోరారు. నిలబడి దిక్కులు ఇచ్చిన నినాదాలు ఇంకా సజీవంగానే ఉన్నాయంటే వారి ఆశయాలు లక్ష్యాలు ఇంకా ముందు సాగించవలసిన కర్తవ్యాలు మిగిలి ఉన్నాయని వాటి సాధనకు నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.. భగత్ సింగ్, సుఖదేవ్, రాజు గురు, లాంటి వారు భారతదేశాన్ని దాస్య శృంకల నుంచి విముక్తి చేయడానికి అమరులైన చారిత్రక దినం నేడు మనం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్ జెస్సీ పాల్. నాయకులు గంగారావు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-పీసీపల్లి : అక్రమంగా మద్య విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 84 క్వార్టర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సానికి ఎస్సై ఏ.నాగేశ్వరరావు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే పెద చెర్లోపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి శ్రీకృష్ణ అక్రమంగా మద్య విక్రయిస్తున్నట్లు అపరిచిత వ్యక్తుల సమాచారం మేరకు స్థానిక ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా అక్రమ మద్యం విక్రయం గుట్టురట్టయింది. దీంతో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న 84 క్వార్టర్ సీసాలను స్వాధీన పరుచుకుని /కృష్ణను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏ.నాగేశ్వరరావు తెలియజేశారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగు తుందని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిని గుర్తించి తన మొబైల్ నెంబర్ 9121102213కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. సమాచారం అందజేసిన వ్యక్తులు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై ఏ.నాగేశ్వరరావు తెలియజేశారు.

జాబ్ మేళాతో యువతకు ఉపాధి

విశాలాంధ్రర-యగొండపాలెం : జాబ్ మేళాతో యువతకు ఉపాధి కలుగుతుందని గౌతమి కళాశాల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి అన్నారు. గురువారం గౌతమి కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 30 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. 9 మంది సెలెక్ట్ అయినట్లు ఆయన తెలిపారు. ఆఫర్ లేబర్స్ మెయిల్ ద్వారా వారికి అందజేయడం జరిగిందన్నారు. సెలెక్ట్ అయిన 9 మందిని బ్యాంక్ హెచ్ఆర్ మేనేజర్ జి. వెంకట్, కళాశాల చైర్మన్ కనుమల్ల గుండారెడ్డి ప్రిన్సిపాల్ రవిబాబులు అభినందించారు.

వెలిగండ్ల గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రంథాలయము 2018 నుండి 2022 వరకు గ్రంథాలయ రికార్డులను తనిఖీ కార్యదర్శి కోటేశ్వరి పరిశీలించారు. గురువారం మండలంలోని వెలి గండ్లలో గ్రంథాలయాన్ని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో రికార్డుల నిర్వహణ చక్కగా ఉందని గ్రంథాలయ పాలకులు భాస్కర్ రికార్డులను పక్కాగా నిర్వహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంధాయ పాలకుడు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ మండల కొఅప్షన్ సభ్యులు లాజర్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్,రాజ్ గురు,సుక దేవ్ అసయాలను కొనసాగించాలని అయన అన్నారు.వారు ప్రాణ అర్పన త్యాగమే మన స్వాతత్యం అని అయన అన్నారు. కార్యక్రమంలో యన్నేస్పీ కార్యదర్శి పవన్ కుమార్,పట్టణ కార్యదర్శి కాశిం, మరికొందరు విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

క్యాన్సర్ స్పెషలిస్ట్ రమణారెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దీని నుండి బయటపడడానికి మార్గాలు అన్వేషించవచ్చని ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రమణారెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నందు గురువారం హెచ్ సి జి ఎం ఎస్ ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న క్యాన్సర్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ స్త్రీలలో ప్రధానంగా రొమ్ము క్యాన్సర్, గరాశేయ ముఖద్వార క్యాన్సర్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని 30 సంవత్సరాలు దాటిన వారు రొమ్ము భాగంలో గడ్డలు ఉన్నట్లయితే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలని ఆయన కోరారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 9 -15 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు టీకా ముందు సక్రమంగా ఉపయోగపడు తుందని, 30 సంవత్సరాల వయసు దాటిన వారు మూడు టీకా మందులను వేయించుకోవాలని ఆయన తెలిపారు .మగవారిలో ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని పొగాకు దాని సంబంధిత వస్తువులను వాడడం వల్ల గ్రామాలలో నోటి క్యాన్సర్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పేగు క్యాన్సర్ వచ్చే లక్షణాలు ముందుగా గుర్తించినట్ల యితే దాని నుండి బయట పడవచ్చు అని ఆయన తెలిపారు. బరువు తగ్గడం, ఆకలి తగ్గిపోవడం లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ బి. రత్నం, పి.హెచ్. ఎన్. మస్తానమ్మ, హెచ్. వి.సుశీల, పి.ఆర్. ఓ.వెంకట్రావ్, ఆశా కార్యకర్తల, ఏఎన్‌యమ్‌లు, యంఎల్‌హెచ్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మరియు శ్రీ దత్త సాయిబాబా మందిరము నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం కన్నుల పండుగగా గురువారం జరిగింది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయాల శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ఆధ్యాత్మికతకు లోటు లేకుండా ప్రజలలో ఆధ్యాత్మిక పరంగా ఆలోచనా భావాలు పెంపొందించేందుకు సిఎస్ పురం, కోవిలంపాడు గ్రామాల మధ్యలో మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం సమీపంలో తన సొంత నిధులతో ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ దైనందిన యాంత్రిక పరమైన జీవనంలో సమాజంలో ఉండే వారికి దైవ ఆధ్యాత్మికతను పెంపొందించి తద్వారా మనిషిలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలి ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని వ్యాప్తి చెందేందుకు ఈ నూతన దేవాలయాల నిర్మాణ కార్యక్రమం ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారథి, కదిరి బాలకృష్ణ, చందనా పట్టాభి రామేశ్వరావు, సుంకర వెంకటాద్రి పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన రావుల సూర్య నారాయణ కుమార్తె వెంకట ప్రసన్న కుమారి,వెంకట సుధాకర్‌ల వివాహ రిసెప్షన్ వేడుక బుధవారం జరిగింది. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.

నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

విశాలాంధ్ర-కొమరోలు : నెలవంక కనిపించకపోవడంతో శుక్రవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుందని ముస్లిం మత పెద్దలు నిర్ణయించారు. రేపు రాత్రి నుంచి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. శుక్రవారం నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం అవుతాయని చెప్పారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కొమరోలు మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాటిచర్ల పంచాయతీకి చెందిన వైసిపి వైస్ సర్పంచ్‌తో సహా గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నియోజక వర్గంలో అశోక్‌రెడ్డి గెలుపుకోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వీడి టీడీపీలో చేరిన వైస్ సర్పంచ్ పందిళ్ళ నాగేశ్వర రావు, శ్రీరాములు, రమణ, పుల్లయ్య, శివబాబు, జి. తిరుపతి, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అశోక్, రమేష్, రంగస్వామి, వెంకటస్వామి, పుల్లయ్య, రాఘవేంద్ర, పెద్ద పుల్లయ్య, పిచ్చయ్య, హరి, వెంకటయ్య, చిన్న నాగయ్య, చిన్న బాలయ్య, చంద్రయ్య, పెద్ద బాలయ్య, వెంకటేశ్వర్లు, చిన్న పుల్లయ్య, కిరణ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, నాగేంద్ర, బాల ఈశ్వరయ్య, కాశీ ఈశ్వరయ్య, పెద్దన్న, వెంకటేశ్వర్లు, నారాయణ, నాగ వంశీ, బాషా, (వెంకటేశ్వర్లు) వెంకట రమణ మరియు మండల టీడీపీ నాయకులు బిజ్జం వెంకట రామిరెడ్డి రెడ్డి, రవీంద్రా రెడ్డి, అనప వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలినేనికి ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. బాలినేని మాట్లాడుతూ ఈ శోభ కృత్ నామ సంవత్సరంలో జిల్లాలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.

నల్లబోతుల వెంకటేశ్వర్లుకు మాతృయోగం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమెర్ల గ్రామ టీడీపీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు మాతృమూర్తి నల్లబోతుల సుబ్బ లక్ష్మమ్మ గుండె పోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలియగానే కనిగిరి మాజీ శాసన సభ్యులు, టీడీపీ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఫోన్‌లో నల్లబోతుల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల టీడీపీ నాయకులు సుబ్బలక్ష్మమ్మ పార్దివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంకు), గుంటుపల్లి శ్రీను, మాజీ జెడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, తడికమల్ల సుబ్బారావు, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, ఆర్ ఆర్. రఫీ, గుత్తి మహేష్, ఫత్తు మస్తాన్,మండ్ల రమణయ్య, మీనిగ నగేష్‌లు ఉన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మన్నం రమణయ్య

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ప్రజాసాహెబ్ పేటలో ఇటీవల 108 అంబులెన్స్ ఫైర్ అయింది. ఆ సంఘటనలో గాయపడిన టిడిపి కార్యకర్త సాధినేని వర్ధయ్య వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సాధినేని వర్ధయ్యను మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని రమణయ్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు యరగొర్ల రమేష్, కంబాలదీన్నె పంచాయతీ ఉపాధ్యక్షులు పొన్నగంటి రోశయ్య తదితరులు ఉన్నారు.

ఉప్పు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఉప్పు పోగు చేస్తున్న రైతుల అవసరాలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన సహాయం అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. గురువారం ఆయన కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో రీసర్వే పనులలో పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉప్పు తయారు చేస్తున్న కొటార్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ఉప్పు తయారీ విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. తమకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని, నిల్వ చేసుకోవడానికి తగిన వసతులు కల్పించాలని కలెక్టర్ను రైతులు కోరారు. తమ బిడ్డలు చదువు కున్నప్పటికీ తగిన ఉపాధి లేక ఉప్పు కొటారుల్లోనే పనిచేసుకుంటున్నారని వారు చెప్పారు. కలెక్టర్ స్పందిస్తూ ఉప్పు సాగు విస్తీర్ణం, దీనిపై ఆధారపడి జీవిస్తున్న రైతుల వివరాలను సమగ్రంగా సేకరించాలని తహశీల్దారు ఆదేశించారు. చదువుకున్న యువతకు మెరుగైన ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యం కల్పిస్తామని ఆయన చెప్పారు. గ్రామంలో ఇలాంటి యువత ఎంత మంది ఉన్నారో "యూత్ సర్వే" నిర్వహించి వారి విద్యార్హతలను సేకరించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో అక్రమంగా రొయ్యల చెరువులు తవ్వారని స్థానికులు కలెక్టర్కు చెప్పగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న చెరువుల యజమానులపై చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు. జిల్లా మత్స్య శాఖాధికారికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు తహశీల్దార్ మురళి. తహశీల్దార్ రమణా రావు ఉన్నారు.

రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘం సభ్యునిగా కృష్ణారావు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘం సభ్యునిగా నియమితులైన ప్రకాశం జిల్లా వాస్తవ్యులు కృష్ణారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ను కలిసి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్లో కృపారావు వివిధ హోదాలలో పనిచేశారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టరుగాను ఆయన విధులు నిర్వహించారు.

భగత్ సింగ్‌కు 'భారతరత్న' ఇవ్వాలి

విశాలాంధ్ర-పామూరు : భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పి.ప్రభాకర్ అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక భగత్ సింగ్ వీధిలో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగం చేసినటువంటి సర్దార్ భగత్ సింగ్ ఆశయాలకు తూట్లు పొడిచే వారిపై నిరంతర పోరాటం కొనసాగి స్తామన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరించడానికి ప్రయత్ని స్తుందని దీనిని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇవ్వకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్ల కు తూట్లు పొడుస్తున్నారని, ఇప్పటికైనా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి ,వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వి సుబ్బారావు ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పి మస్తాన్రావు, సహాయ కార్యదర్శి ఆర్ సూరిబాబు ఏఐటీయూసీ నాయకులు అబ్బిశెట్టి నరసింహారావు, వెంకట్రెడ్డి, మాల కొండయ్య సిపిఐ నాయకులు మోహన్‌రావు, సురేష్ రఘునాథరెడ్డి, నాగరాజు, నాగూర్ పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే

విశాలాంధ్ర-మార్కాపురం : ఐజేయు పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం 'డే' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ నుండి జర్నలిస్టులు కోర్టు సెంటర్లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఏపీయుడబ్ల్యూజే నాయకులు ఎన్‌వి రమణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమని అయితే నేడు ఆ పత్రికా స్వేచ్ఛకు తీవ్ర ముప్పు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజు రోజుకు మీడియా, ప్రజా స్వామ్యవాదులపై దాడులు తీవ్రతరం అవుతుండడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. మీడియా సెల్ ను ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్ట్ లందరికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు నేటికి ఆర్థిక సహకారం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున ఇప్పటికయినా వారిని ఆదుకోవాలని ఎన్‌వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ బీఆర్ అంబెద్కర్‌కు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి డి.మోహన్ రెడ్డి, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కె రజాక్ బాబు, సిపిఎం కార్యదర్శి డి.సోమయ్య,ఏపీయుడబ్ల్యూజే నాయకులు ఎస్ కె మహబూబ్ సుభాని, ఎస్ కె అన్ను, డి. బాబి,ప్రకాష్, సురేష్, నరేంద్ర, సుదర్శన్,రాజు, సుబ్బారావు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

స్టాకు రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పెట్రోల్ బంకులు యజమానులు పెట్రోలు, డీజిల్ వివరాలను స్టాకు రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తహసీల్దార్ ఎస్ ఉష రాణి కోరారు. మండలంలోని బృందావనం(1) పులిపాడు(1) ఉలగల్లు(2) ముండ్లమూరు(3) శంకరాపురం(1) మారేళ్ల(1) ఈదర(1) గ్రామాల లోగల పెట్రోల్ బంకులను గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెట్రోల్ బంకులకు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పెట్రోల్ బంకులకు బీఫామ్ ఉండాలని తెలియజేశారు. ఎక్స్ప్లోజివ్, లీగల్ మెట్రాలజీ, డిస్టెన్స్, స్టాక్ బోర్డు, సామర్థ్య సాంద్రత, పిల్లర్ పేపర్, కలిగి ఉండాలని ఆమె తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద నీళ్లు, బాత్రూంలు, జనరేటర్, గాలి ఉండాలన్నారు. ఎవరైనా కల్తీ పెట్రోల్ పోస్తున్నారని తెలిస్తే ఆ పెట్రోల్ బంకును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టి రవి కాంత్, వీఆర్వోలు కోటయ్య, రమణ, గురవయ్య, దయానందం, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

హోమియో క్లినిక్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోమియో క్లినిక్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకయ్యమ్మ మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌లు గురువారం ప్రారంభించారు. చైర్మన్ వెంకయమ్మ మాట్లాడుతూ దర్శి పట్టణంలో మూడు దశాబ్దాల నుండి వైద్యశాల అందిస్తున్న ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ జమాల్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించిన ఘనత జమాల్‌ది అన్నారు. వారి తనయుడు డాక్టర్ ఎస్ ఎం భాష హోమియో క్లినిక్‌లో నిర్వహిస్తూ అత్యవసర సేవలో భాగంలో కూడా చురుగ్గా పాల్గొంటూ వైద్య సేవలో అందిస్తున్నారు. వారిని అభినందించారు. అనంతరం అంబులెన్స్‌ను ప్రారంభించారు. అత్యవసర సేవ భాగాల్లో ఒంగోలు, గుంటూరు ప్రాంతాలకు పేషెంట్లు చేరవేసేందుకు అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బూచేపల్లి అభిమానులు బూచేపల్లి యూత్ నాయకులు భవనం మురళి రెడ్డి హోమియో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సేవలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు ప్రతి ఒక్కరికి అందించి వాటిని వేగవంతం చేయాలని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో గురువారం వెల్ఫేర్, డిజిటల్, సచివాలయ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఆయుష్మాన్ భారత్‌లో చేర్పించాలన్నారు. చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. గృహ నిర్మాణాలు చేపట్టుకునే వారికి జాబ్ కార్డు ఉంటే ఇంటి పనులు చేసుకుంటే ఉపాధి ద్వారా మస్టర్లు వేస్తామన్నారు. గృహ నిర్మాణాలు చేపడుతున్న వారికి బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించాల్సిన బాధ్యత డ్వాక్రా మహిళలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి పి ఓబులేసు, ఏపీఓ కే కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా ఇంటింటికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల భీమవరం, పోలవరం గ్రామాలలో గురువారం డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నందు ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వారి ఇంటికి వెళ్లే వైద్య సేవలు అందించడం జరు గుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ దీటుగా ప్రభుత్వ వైద్య శాలలో అధు నూతనమైన పరికరాలతో 74రకాల మందులు12 టెస్టులతో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే యం యం సుభాని, సుమతి, ప్రసాద్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని సిఐటియు నాయకులు రావెళ్ల మాలకొండయ్య అన్నారు. గురువారం మండలంలోని వెలిగండ్ల కేంద్రం నందు భగత్ సింగ్ 92వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిస్తాం భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్‌లకు భారత స్వాతంత్ర సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు వెద జల్లి ప్రజలను చైతన్య పరిచిన వ్యక్తి విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలు చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడని ,భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు, కేవలం 25 సంవత్సరాల వయసులో బ్రిటిష్ పాలకుల చేతిలో ఉరి తీయబడిన వ్యక్తి అని వారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కోరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించటం ద్వారా, మరో నూతన సమాజ నిర్మాణానికి కదిలి పనిచేస్తామని, కార్మిక వర్గవ నాయకత్వంలో సమ సమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం, దేశం కోసం, ప్రజల కోసం సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి నిస్వార్థంగా నిజాయితీగా ప్రజల కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నాము, ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘనాయకులు రాయల లక్ష్మయ్య, బుసిరెడ్డి తిరుపతిరెడ్డి, రాయల రమాదేవి, కాకర్ల నాగేశ్వరి, కొండపోగు భాగ్యం, గజ్జల రాము పాల్గొన్నారు.

భారీగా గంజాయి నిల్వలు స్వాధీనం

విశాలాంధ్ర - శింగరాయకొండ :

శింగరాయకొండలో మరోసారి భారీగా గంజాయి నిల్వలు బయటపడ్డాయి. స్థానిక పాత శింగరాయకొండలో వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా 40 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈగంజాయి నిల్వలతో సంబంధం ఉన్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈగంజాయి విలువ దాదాపు ఆరులక్షల రూపాయల ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. తనిఖీల్లో భాగంగా పాత శింగరాయకొండ బాలిరెడ్డి నగర్ కు చెందిన కోదూరి రాములమ్మ అనే మహిళ వద్ద 20 కేజీల గంజాయి దొరికింది. ఆమె నుండి వివరాలు సేకరించిన ప్రకారం కందుకూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు కావలిలో నివాసం ఉంటూ ఆమెకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు వివరాలు అందించారు. ఆసమాచారం మేరకు కావలిలోని వారి ఇళ్ళలో తనిఖీలు చేయగా మరో 20 కేజీల గంజాయి లభించినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసుకు సంబంధించి కట్టారంగయ్య, కట్టాకుమారి, కట్టాజీవన్ అనే వ్యక్తులను కూడా ఈకేసులో అరెస్ట్ చేసినట్లు సిఐ రంగనాథ్ తెలిపారు. సిఐతో పాటు శింగరాయకొండ ఎస్ఐ ఫిరోజా ఫాతిమా సిబ్బంది ఈదాడిలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు వేసిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ 7స్థానాలకు 8మంది పోటీచేశారు. ఉత్కంఠగా జరుగుతున్న పోలింగ్‌లో ఇరు పార్టీల శాసన సభ్యులలో రెబల్ అభ్యర్థులు ఉండడంతో పోటాపోటీగా జరిగిన పోలింగ్లో ఓటు వేశారు. అధిష్టానంపై గుర్రుగా ఉన్న దర్శి శాసన సభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పార్టీకి అనుకూలంగానే ఓటువేశారు.

శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు జన్మదినోత్సవం సందర్భంగా శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు లాయర్ పేట సాయిబాబా గుడి వద్ద కేక్ కట్ చేసి అనాధలకు యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివం శరణాలయంలో వృద్ధులకు నూతన వస్త్రాలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ గిరిజా శంకర్ శాండిల్య హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో అనేక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఎంతోమందికి సూచనలు సలహాలు ఇస్తూ అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తున్న మారెళ్ళ సుబ్బారావు అభి నందనీయుడని అన్నారు. సిటిజన్ ఫోరం అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు మాట్లాడుతూ మారెళ్ళ సుబ్బారావుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి మానవత్వంతో సహాయపడటం గర్వకారణం అని అన్నారు. చైతన్య స్వర భారతి అధ్యక్షులు నూకతోటి శరత్ బాబు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి కోచూరి శ్రీదేవి, మండవ లావణ్య. మాజీ ఎంపీపీ వివరం గోవిందు. నైనాల వేణుగోపాల్. కుర్ర ప్రసాద్. అడపా జనార్దన్. పెమ్మా నాగేశ్వరరావు. చౌదరి పాల్గొన్నారు.

గర్భిణీలకు భోజన సదుపాయం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా జరుగు పరీక్షల నిమిత్తం వచ్చినవారికి మధ్యాహ్న భోజనం కురిసేడు లైన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహాయముతో భోజన సదుపాయం కల్పించడం జరుగుతుంది. లైన్స్ క్లబ్ వారి సభ్యులు ద్వారా 9 నెలల నుండి జరుగుతున్న భోజన సదుపాయం అందజేస్తున్న దాతలకు గురువారం ప్రాథమిక వైద్యశాల యందు డాక్టర్ ప్రవీణ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బెల్లం కోటేశ్వరమ్మ తహసిల్దార్ షేక్ నాగుల్ మేర హాజరై దాతలను గురించి మరియు కురిచేడు లైన్స్ క్లబ్ సభ్యులను గురించి వివరించడం జరిగింది. అనంతరం భోజన సదుపాయం కల్పించిన దాతలు ఇందూరు వెంకట నర్సిరెడ్డి దంపతులను అలాగే సయ్యద్ హుస్సేన్‌ను దేవత నాగేంద్ర బాబును ఇందూరు నర్సిరెడ్డి నూతన దంపతులను గణపర్తి శేషయ్యను పోలేపల్లి అనంత వెంకట లక్ష్మీనారాయణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జేబి రామారావును సూరే గుప్తాను పి హెచ్ ఎన్ ను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బెల్లం కోటేశ్వరమును తహసిల్దార్ షేక్ నాగుల్ మేరాను ఘనంగా సాల్వాలతో సత్కరించారు. డాక్టర్ సుధారాణి లైన్స్ క్లబ్ సభ్యులు డైరెక్టర్లు ఎలిశెట్టి రంగనాయకులు వివి రమణారావు ఆశా కార్యకర్తలు అటెండర్ కే రమేష్ తదితరులు పాల్గొన్నారు

శెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు మార్కెట్ యార్డ్‌లో సొసైటీ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రంను సొసైటీ చైర్ పర్సన్ ఉప్పుగుండూరి శ్రీనివాసప్రసాదు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరకల్పించేందుకు కొనుగోలు కేంద్రం ప్రదాన ఉద్దేశ్యం మన్నారు. బయట మార్కెట్ 4700కు మించిలేదన్నారు. తద్వార రైతుల దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే క్వింటా 5335కు కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన వెంటనే 10రోజుల్లో రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాధికారి పి వెంకట్రావు, రైతుసంఘం నాయకులు జి బసవపున్నయ్య సొసైటి మాజీ అధ్యక్షులు మక్కెన బాబురావు, సిఇఓ కోటేశ్వరరావు, చెన్నుపాటి వెంకట్రావు, కోఆపరేటివ్ బ్యాంకు మేనేజరు శ్రీనివాసరావు, సూపర్ వైజర్ కోట రమే, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కంభంలో గ్రామ సింహాల బెడద బెంబేలెత్తుతున్న ప్రజలు

విశాలాంధ్ర-కంభం : స్థానిక కంభం పట్టణంలో గ్రామ సింహాలైన కుక్కల బెడదకు ప్రజలు హడలిపోతున్నారు. ఈ కుక్కల బెడద లేకుండా చేయాలని దాదా అనే 7వ వార్డు మెంబరు పంచాయితీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే ఈ గ్రామ సింహాల వేటుకు ఇప్పటికే 5 మందిని గాయపర్చినట్లు సెక్రటరీకీ తెలియజేశారు. అదేవిధంగా రానే వచ్చింది రంజాన్ మాసము. ఈ రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు ఒక్క పొద్దులుండే సమయం పెద్దవారు, చిన్న పిల్లలు కలసి తెల్లవారుజామున ప్రార్దనలకు వెళ్తుంటారు. ఇలా వెళ్ళే సమయంలో ఈ కుక్కలు ఎక్కడ ప్రజలను గాయపరుస్తాయోనని హడలెత్తి పోతున్నారు. అదేవిధంగా ప్రతిరోజు ఈ శునకాల వలన వాహన దారులకు అడ్డంగా రావటం పట్ల ఎన్నో ప్రమాదాలకు గురైనారని , సా'నిక ప్రజలు నడుచుకుంటూ వెళ్ళే వారిని కూడ గాయ పరుస్తున్నాయని అలాగే సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక ప్రార్దనలు జరుగుతాయి కాబట్టి మసీదుల పరిసర ప్రాంతాలలో శానిటేషన్ కూడా చేయించ వలసినదిగా పంచాయితీ కార్యదర్శి బ్రహ్మయ్యకు వినతి పత్రం అతార్ షేక్.హుస్సేన్ (దాదా) అందజేసి ఇప్పటికైన గ్రామ సింహాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-కంభం : ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు 1వ తరగతిలో 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి పేర్కొన్నారు. గురువారం స్థానిక కృపామృత పాఠశాల, గౌతమ్ స్కూల్, శ్రీ వేంకటేశ్వర అన్ ఎయిడెడ్ పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం మండలంలోని అన్ని ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలు 2023-24 విద్యా సంవత్సరానికి 25 శాతం సీట్లను బలహీన వర్గాలకు చెందిన వారికి కేటాయింపు చేయాలనీ, సంబధిత ప్రభుత్వ ఆదేశ పత్రాలను నోటీసు బోర్డులో తప్పనిసరిగా ఉంచాలని అన్నారు. ఆయా పాఠశాలల నోటీసు బోర్డులను ఎంఈఓ స్వయంగా పరిశీలించి సూచనలు చేశారు. అన్ని పాఠశాలలో ఫీజు వివరాలను సైతం నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. సిఆర్పిలు మురళీమోహన్, రామలింగయ్య ఏ.వి.ఎన్ శైలజ పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో రాష్ట్రం

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకు పోయిందని మండల టిడిపి మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో దళిత వాడలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మారెళ్ళ గ్రామ ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. సుబ్బారావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో దళితులు తీవ్రంగా నష్టపోయారని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. రాఘవరెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో రైతుల అభివృద్ధి చెందారని, రోడ్లు అభివృద్ధి చేశారన్నారు. టిడిపి ప్రకాశం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి చెందాలన్నా, ఉద్యోగాలు రావాలన్నా మరలా టిడిపి ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకతతో ఈ మధ్య జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు స్థానాలు టీడీపీ కైవసం చేసుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు అంకమ్మరావు, వాకా బ్రహ్మరెడ్డి, బాబు, శ్రీను, భార్గవ పాల్గొన్నారు.